క్లుప్తంగా

రూ.10 నాణేలు వినియోగించొచ్చు
– ఏపీజీవీబీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్

భువనగిరి : రూ.10నాణేలు చలామణిలో ఉన్నాయని వాటిని ప్రజలు వినియోగించొచ్చని ఏపీజీవీబీ జనరల్ మేనేజర్ చెన్నా శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. గత రూ. 10ల నాణేలు చెల్లుబాటులో లేవని తప్పుడు ప్రచారం జరుగుతుందని ఎవరూ నమ్మవద్దన్నారు. రూ.10నాణేల చెల్లుబాటుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కాకుండా నాణేలు వినియోగించొచ్చన్నారు.

నూతన కమిటీ ఎన్నిక


పురుషోత్తం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర చేనేత జన సమాఖ్య జిల్లా కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘవ రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేశ్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కర్నాటి పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా రాపోలు సత్యనా రా యణ, మిరియాల నాగార్జున, ప్రధానకార్యదర్శిగా అయిటిపాముల మహేందర్, సహాయకా ర్యదర్శిగా ఈపూరి విష్ణు, కోశాధికారిగా బింగి భాస్కర్, కార్యవర్గసభ్యులుగా ఏలే శ్రీని వాస్, గజ్జెల రామకృష్ణ, గంజి చంద్రయ్య, కూ రపాటి అంజయ్య, ఇమ్మటి ఈశ్వర్, కర్నాటి జనార్దన్, లక్ష్మీనారాయణను ఎన్నుకున్నారు.

చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న కలెక్టర్

భువనగిరిటౌన్ : భువనగిరి జిల్లా సెర్ప్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఏపీఎం గంట లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సెర్ప్ సంస్థ నుంచి మంజూరైన రూ. 10 లక్షలు, స్త్రీనిధి బ్యాంక్ నుంచి ఎక్స్ గ్రేషియో కింద మంజూరైన రూ. 1. 50లక్షలు చెక్కులను కలెక్టర్ హనుమంతు కే. జెండగే బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, హెచ్‌ఆర్ కవిత, స్త్రీనిధి ఆర్‌ఎం రామకృష్ణ తదితకెలె ఉన్నారు.

పాల ధరలు తగ్గించొద్దు

వలిగొండ : పాల ధరలను తగ్గించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కూర్పుపెల్లి గ్రామంలో బుధవారం పాడి రైతులు బుధవారం నిరసన తె లిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కా ర్యదర్శి సిర్పంగి స్వామి, వీర్లగడ్డ పాల సొసైటీ చైర్మన్ కండకట్ల సాయిరెడ్డి మాట్లాడుతూ పా ధరలు తగ్గించి పాడి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. కార్యక్రమంలో దయ్యాల మల్లేశం,కందడి శ్రీనివాస్ రెడ్డి, లోడి మల్లేశం, సత్యరాములు పాల్గొన్నారు.

రైతు భరోసా ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం): రైతులకు రైతు భరోసా ఇవ్వాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కూరెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట పెట్టుబడిసాయం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నా రు. ఆయన వెంట ఎర్కల స్వామి, పుట్ట నర్సిరెడ్డి, నిమ్మనగోటి గణేష్ పాల్గొన్నారు.

స్కావెంజర్లను నియమించాలి

వలిగొండ : పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని టేకులసోమారం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మైసోల్ల నరేందర్, ఎసోఫ్, లక్ష్మణ్, లోకేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జి పనుల పరిశీలన

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, పున్నమ్మ, యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భజనమండలి వార్షికోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి భజనమండలి వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, కొంగరి బాల్‌నర్సింహ, కూరపాటి వెంకటేశం, భాస్కర్ బాల్‌నర్సింహ, సత్యనారాయణ, ఉప్పలయ్య, చెన్నకేశవులు, నరేందర్, రాజు, హరిప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

యాదగిరిగుట్ట రూరల్: విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వేలుపల్లి గ్రామ శివారులో బుధవారం జరిగింది. వివరాల ప్రకారం..యాదగిరిగుట్ట మండలం జంగంపల్లికి చెందిన మాటూరి వినయ్ గౌడ్ తనకున్న ఆవును వేలుపల్లి గ్రామ శివారులో మేత మేపుతుండగా ప్రమాదవశాత్తు సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.

బిక్కేరు వాగుకు జలకళ

- బిక్కేరులో పారుతున్న గోదావరి జలాలు
- వాగు పరిసరాల్లో పెరగనున్న భూగర్భ జలాలు
- యాసంగిలో తీరనున్న సాగునీటి సమస్య
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు


జానకీపురం చెక్‌డ్యామ్ వద్ద పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలు

అడ్డగూడూరు : బిక్కేరు వాగు జలకళను సంతరించుకుంది. మల్లన్నసాగర్ నుంచి వచ్చే గోదావరి జలాలతో గంధమల్ల చెరువు నిండి అలుగుపోస్తుంది. దీంతో గుండాల, మోత్కూరు మండలంలోని సదర్‌షాపురం నుంచి అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల, జానకీపురం చెక్‌డ్యామ్‌ల మీదుగా చిర్రగూడూరు, అనంతారం, కోటమర్తి, ధర్మారం వరకు గోదావరి జలాలు బిక్కేరు వాగులో పరవళ్ల తొక్కుతున్నాయి. బిక్కేరువాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌లు గోదావరి జలాలతో నిండి జలకళను సంతరించుకున్నాయి. దీంతో వాగు పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి యాసంగి పంటల సాగుకు నీటి సమస్య తీరుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వర్షాలు లేక ఇబ్బందులు

ఈ ఏడాది సరైన వర్షాలు కురవకపోవడంతో మండలంలోని బిక్కేరు వాగు పారలేదు. దీంతో వాగు చుట్టుపక్కల గ్రామాల్లో సాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా మండలంలోని చిన్నపడిశాల,జానకీపురం,చిర్రగూడూరు , కోటమర్తి, ధర్మారం, లక్ష్మీదేవికాల్వ గ్రామాల్లోని చెరువులు, కుంటలు ఎండిపోయాయి. దీంతో వానాకాలంలో రైతులు అంతంత మాత్రంగానే వరి సాగు చేశారు. కొంతమంది రైతులు వాగులో బోర్లు వేసి కిలోమీటర్ల దూరం పైపులైన్లు వేసుకుని పంటలు సాగు చేశారు. అయితే ఎమ్మెల్యే మందుల సామేల్ సీఎం రేవంతరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి మండలంలో నెలకొన్న సాగునీటి సమస్యను తీసుకెళ్లి గంధమల్ల రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలు విడుదల చేయించారు. ఇప్పుడు గోదావరి జలాలతో బిక్కేరు వాగు పారుతుండడంతో బోరు, బావుల్లోకి నీరు పైకి వచ్చే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో సాగునీటి సమస్య ఉండదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పెరగనున్న వరిసాగు..

బిక్కేరు వాగులో గోదావరి జలాలు ప్రవహిస్తుండడంతో యాసంగిలో సాగునీటికి ఎలాంటి కొరత ఉండదని రైతులు అభిప్రాయపడుతున్నారు. వానాకాలంలో ధర్మారం 466ఎకరాలు, లక్ష్మీదేవికాల్వలో 800ఎకరాలు, జానకీపురం గ్రామంలో 573ఎకరాలు, చిన్నపడిశాల గ్రామంలో 586ఎకరాలు, చిర్రగూడూరు గ్రామంలో 450 ఎకరాలు, కోటమర్తి 1249 ఎకరాల్లో పంట సాగు చేశారు. కాగా యాసంగిలో బిక్కేరు పరివాహక ప్రాంతంలో వరిసాగు పెరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సాగునీటి ఇబ్బందులు ఉండవు



సాగునీరు లేక పోవడంతో వానాకాలంలో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవతో బిక్కేరు వాగులో గోదావరి జలాలు పారుతున్నాయి. ఇటీవల కాలంలో వాగులో నిర్మించిన చెక్ డ్యామ్‌లు జలకళను సంతరించుకున్నాయి. దీంతో వాగు చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగనున్నాయి. యాసంగిలో సాగునీటికి ఇబ్బందులు తీరనున్నాయి.

–కొప్పుల నిరంజన్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్, అడ్డగూడూరు

సంతోషంగా ఉంది



బిక్కేరు వాగులో గోదావరి జలాలు పారుతుండడం సంతోషంగా ఉంది. భూగర్భ జలాలు పెరిగి యాసంగి పంట సాగుకు నీటి కష్టాలు తీరనున్నాయి. వానకాలంలో ఆరు ఎకరాలే సాగు చేశాను యాసంగిలో 10ఎకరాలు సాగు చేస్తాను. గోదావరి జలాలు రావడానికి ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– ననుబోతు సమ్మయ్య, రైతు, జానకీపురం

విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

- డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య


మాట్లాడుతున్న సోమయ్య

భువనగిరి : విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో తెలంగాణ విద్యా రంగం సమస్యలు–సవాళ్లు –కర్తవ్యాలు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం విద్యారంగానికి ప్రభుత్వం కేటాయించిన 7.3 శాతం బడ్జెట్ కాకుండా బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. సమీకృత గురుకులాలు, స్కిల్ యూనివర్శిటీ, క్రీడా యూనివర్శిటీలను ప్రకటించి గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టినప్పటికీ జీవో నంబర్ 25 ద్వారా 60 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని చెప్పడం సరికాదన్నారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ భాస్కర్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, నాయకులు లింగయ్య, శ్రీనివాసచార్యులు, శివలింగం, లక్ష్మీనర్సంహ్మారెడ్డి, అనిత, సత్తయ్య, రమాదేవి, శ్రీశైలం, శశికాంత్,దశరథ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం


బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాచారం గ్రామస్తులు

యాదగిరిగుట్ట రూరల్: నియోజకవర్గంలోని చెరువులను, కుంటను గోదావరి జలాలతో నింపడం పట్ల హ ర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని కాచారం గ్రామస్తులు బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుగుణరామ్‌రెడ్డి, నిలగొండ వెంకటయ్య, ప్రకాశ్, బుచ్చిరెడ్డి, చంద్రయ్య, ప్రభా కర్, పోశెట్టి, ఇస్తారి, సత్తిరెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్, నరసింహులు, ఎల్లయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అరెస్టు

మోత్కూరు : రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమ నిర్మాణంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేసి మోత్కూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, మర్రి అనిల్‌కుమార్, కె.సోంమల్లు, పరమేష్, విద్యాసాగర్, శోభన్‌బాబు, శ్రీను, ఇంద్రశేఖర్, నరేష్, వెంకన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మద్దతు తెలిపారు.


అరెస్టయిన మాజీ ఎంపీ లింగయ్య యాదవ్

మణియండ్లగుట్ట మైనింగ్ కాంట్రాక్ట్‌ను రద్దుచేయాలి


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

వలిగొండ : మండలంలోని మణియండ్లగుట్ట మైనింగ్ కాంట్రాక్టును రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయాన పాల్గొని మాట్లాడారు. మండలంలోని రెడ్లరేపాక రెవెన్యూ పరిధిలోని 580 సర్వే నంబర్ మణియండ్లగుట్టలో సుమారుగా 36 ఎకరాల ప్రభుత్వ భూమిని లీజుకు లీజింగ్ ఇవ్వడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. అనంతరం పట్టణ శాఖ కార్యదర్శిగా సుద్దాల సాయికుమార్ను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపాక యాదయ్య, ఎల్లంకి మహేష్,మచ్చ లక్ష్మీనారాయణ, సలాద్రి రవీందర్, బొడిగే సుదర్శన్, పారుపల్లి నరసింహ, గోరయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎం, వీఓను సస్పెండ్ చేయాలని ధర్నా


సంఘ బంధం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మహిళా సంఘాల సభ్యులు

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామ సంఘ బంధంలో అక్రమాలకు పాల్పడుతున్న ఏపీఎం అంజయ్య, వీఓ మంజులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాల సభ్యులు బుధవారం సంఘబంధం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఏపీఎం గ్రామ సంఘ బంధం అధ్యక్ష, కార్యదర్శులను, వీఓను అడ్డం పెట్టుకొని రూ.4.40 లక్షల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సంఘబంధం నుంచి తీసిన డబ్బులను లెక్కలు చెప్పాలని గతంలో కోరినప్పటికీ ఏపీఎం కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. వీవో స్త్రీ నిధిలో రూ.74 వేలు తీసుకొని తిరిగి చెల్లించడం లేదన్నారు. సమావేశం నిర్వహించాలని కోరినా ఏపీఎం, వీవో వినిపించుకోవడం లేదన్నారు. సంఘ బంధం కార్యవర్గాన్ని మార్చాలని, అవినీతికి పాల్పడిన సొమ్మును తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో బీసు లక్ష్మి, కళ్లెం పున్నమ్మ, యామగాని సులోచన, బుర్ర ఉష, యామగాని జయమ్మ, పద్మ, నర్సమ్మ, మలిపెద్ది ఉమ, ఆరె పద్మమ్మ, బత్తిని రేణుక తదితరులు పాల్గొన్నారు.

జలాల్‌పూర్‌లో వైద్యశిబిరం

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని పల్లె దవాఖాన ప్రాంగణంలో బుధవారం మెగా ఆయూష్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో 101 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమం మండల ఆయుర్వేదిక్ వైద్యశాల డాక్టర్ క్రాంతి కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, ఫార్మసిస్ట్ శంకర్, ఏఎన్‌ఎం ఫరిధా, జ్యోతి, లక్ష్మి సుజాత, భార్గవి, నవనీత పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులపై వివక్ష చూపడం తగదు

భువనగిరిటౌన్ : రెడ్ క్రాస్ సంస్థ మేనేజింగ్ కమిటీ సభ్యులపై వివక్ష చూపడం తగదని రెడ్ క్రాస్ మేనేజింగ్ జిల్లా కమిటీ సభ్యుడు కొడారి వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్‌క్రాస్ జిల్లా సర్వసభ్య సమావేశంలో మేనేజ్‌మెంట్ సభ్యులను కనీసం సభకు పరిచయం చేయకపోవడం, జిల్లా చైర్మన్ నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. మాజీ ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశానికి హాజరైన వేదిక మీదకు పిలవకపోవడం సరికాదన్నారు. తన ఇష్టానుసారం సంస్థను నడిపిస్తున్న విషయంపై కలెక్టర్, గవర్నర్ ల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

వైటీడీఏలో ఉన్న ఆంక్షలు తొలగించాలి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ)లో ఉన్న ఆంక్షలను తొలగించాలని పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మధ్యవర్తుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ఉద్ఘాటన, పునః ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆశించిన విధంగా జరగకపోవడంతో యాదగిరిగుట్టతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడిపోయిందన్నారు. డీటీసీపీలో ఉన్నటువంటి నియమ, నిబంధనలను అమలు పరచాలని కోరారు. గతంలో చేసిన వెంచర్లలో మిగిలిపోయిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సుమారు పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మధ్యవర్తులు పాల్గొన్నారు.

రూ.500 బోనస్ ఇవ్వాలి

ఆలేరురూరల్ : దొడ్డురకం ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చొడబోయిన కనకయ్య, పరుశరాములు, రవి, శ్రీనివాస్ భిక్షపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగింత

భువనగిరిటౌన్ : పట్టణంలోని శిశు గృహంలో ఉన్న చిన్నారిని సీడబ్ల్యూసీ సభ్యులు బుధవారం తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాల ప్రకారం .. తుర్కపల్లి మండలం వాసాలమర్రి కి చెందిన దంపతులు తమ చిన్నారిని బంధువులకు దత్తతకు ఇచ్చారు. కాగా తాము తెలియక దత్తను ఇచ్చామని మా పాపా మాకు కావాలని తల్లిదండ్రులు కోరడంతో శిశు గృహంలో ఉంటున్న చిన్నారిని బుధవారం తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రతి వారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయరాణిని ఇంటికి వెళ్లి రిపోర్టు పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులకు పాపను అప్పగించిన వారిలో సీడబ్ల్యూసీ చైర్మన్ బండారు జయశ్రీ, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి.సైదులు, బాలల సంరక్షణ అధికారులు పాల్గొన్నారు. కాగా చిన్నారిని విక్రయించినట్లు అనుమానం ఉందని తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయరాణి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కొండూరు భాస్కర్ బుధవారం కుర్చీలు, టేబుళ్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న, మత్స్యగిరి, సాయి, పాల్గొన్నారు.

వైస్ చైర్మన్‌కు సన్మానం

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తంను బుధవారం రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన పగడాల శ్రీశైలం , గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట శశికుమార్‌గౌడ్ లు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం, మక్తా అనంతారం, వెంకిర్యాల, పల్లెగూడెం, రుద్రవెల్లి, గూడూరు, కొండమడుగు, నెమురగొముల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాల్‌రెడ్డి, బాలకృష్ణగౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ శ్యామ్, పీఏసీఎస్ డైరెక్టర్లు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఎనగంటితండా, అల్లాపురం, దండుమల్కాపురం, చిన్నకొండూరు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహశీల్దార్ హరికృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎడి.వెంకటేశ్వర్‌రావు, ఏఓ ముత్యాల నాగరాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, పబ్బు రాజు, ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సంగెం, వర్కట్‌పల్లి, గోకారం, జాలుకాల్వ, నెమిలకాల్వ, బూర్లగడ్డ, లోతుకుంట, లింగరాజుపెల్లి, అక్కంపల్లి, నాతళ్లగూడెం, మాందాపురం, రెడ్లరేపాక, ఎం. తుర్కపెల్లి, నరసాయగూడెం, వేములకొండ, నరసాపురం, దుప్పెల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయా గ్రామాల మహిళా సంఘం అధ్యక్షురాలు, వీవోఏలు ప్రారంభించారు . ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం ఝాన్సీ, బద్దం సంజీవరెడ్డి కీసర రాంరెడ్డి, బాతారాజు బాల నరసింహ, 'సతీష్, గుండు శేఖర్ రెడ్డి, సిర్పంగి స్వామి , మీసాల శేఖర్ పాల్గొన్నారు.


బీబీనగర్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, నాయకులు

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

భూదాన్‌పోచంపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని డీసీసీబీ డైరెక్టర్ అందెల లింగంయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని పిలాయిపల్లి, జగత్‌పల్లి, పెద్దగూడెం, జూలూరు, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రేనిగుంట్ల లాలయ్య, కుక్క దానయ్య, సహకార సంస్థ సీనియర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, సీఈఓ రెబ్బాస్ నర్సింహ, మాజీ సర్పంచులు అందెల హరీష్, మన్నె పద్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి, దుర్గం శ్రీశైలం, భూషణ్‌గౌడ్, రంగ విశ్వనాథం, కందాల యాదిరెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, కాసుల అంజయ్య, దయాకర్, నర్సింహ, మక్తాల గోవర్ధన్, ఏనుగు దర్శన్‌రెడ్డి, మోటె బాలు, చేగూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ లింగంయాదవ్

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్‌నారాయణపురం : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపురం సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సురేష్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు కిషన్‌నాయక్, ఉప్పల కృష్ణ, బొడ్డుపల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య, బెల్లంకొండ పారిజాతశంకరయ్య, ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, భిక్షపతినాయక్, నోముల మాధవరెడ్డి, కొన్‌రెడ్డి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్‌నారాయణపురం : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జంగారెడ్డి


చౌటుప్పల్ రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ హరికృష్ణ


వలిగొండ : కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు, రైతులు

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి


మాట్లాడుతున్న పసుపునూరి వీరేశం

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొదటి రోజే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం మొదటి సంతకం చేస్తానన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పది నెలలు గడిచిన ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని విమర్శించారు. అసంపూర్తిగా నిలిచిన రైల్వే అండర్‌పాస్‌తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఆర్.జనార్దన్, చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, ఎండీ సలీం, బాంబే రవి, ఉప్పలయ్య, కళ్లెపు అడివయ్య, పంగ రవి, సమర సింహారెడ్డి, సత్యం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : సిమెంట్ పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణలో నిరసన తెలుపుతున్న స్థానికులు


ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని బయటకు పంపుతున్న స్థానికులు


స్థానికులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పంట రుణం ఇవ్వడం లేదు
– ముశిపట్ల గ్రామానికి చెందిన మహిళా రైతు ఆవేదన

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ తనకు పంట రుణం మంజూరు చేయడం లేదని ముశిపట్ల గ్రామానికి చెందిన మహిళా రైతు బుషిపాక లక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. బుధవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ.. తనకు గ్రామంలో 156ఉ సర్వే నంబర్‌లో ఎ.1.24 గుంటల భూమి తన పేర అసైన్డ్ పట్టా ఉందని, పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయని పేర్కొంది. పంట రుణంపై కలెక్టర్ అప్రూవల్ తీసుకువచ్చినా సదరు బ్యాంకు మేనేజర్ పట్టించుకోవడం లేదని తెలిపింది. గతంలో కూడా ఇదే బ్యాంకులో పంట రుణం ఇచ్చారని, కానీ ప్రస్తుతం బ్యాంకు మేనేజరు ఇవ్వడం లేదని పేర్కొంది. అసైన్డ్ భూమి అని, ధరణి స్టేటస్‌లో ప్రొహిబిటెడ్ అని చూపిస్తుందని, క్రాప్ లోన్ ఇవ్వనని, బ్యాంకు నుంచి బయటకు వెళ్లిపో అని దురుసుగా మాట్లాడుతున్నాడని వాపోయింది. ఈ విషయమై బ్యాంకు మేనేజర్‌ను సంప్రదించగా వివరణ ఇవ్వడానికి నిరాకరించారు.

చేప పిల్లలు పంపిణీ చేయాలి

బొమ్మలరామారం : మత్స్య కార్మికులకు చేప పిల్లలు పంపిణీ చేయాలని మర్యాల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు ప్యారారం రాములు డిమాండ్ చేశారు. మండలంలోని మర్యాల గ్రామంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.చేతి వృత్తుల వారికి చేయూతనివ్వాల్సిన ప్రభుత్వ వారి ఉపాధి మార్గాలను గండికొట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే చెరువుల్లో చేప పిల్లలు వదలాలన్నారు. ఈ కార్యక్రమలో మత్స్య కార్మికులు తత్తరి అశోక్, పెంటబోయిన నర్సింహ, యార పుండరి, గువ్వ సత్యనారయణ,మంద వెంకటేషం, ప్యారారం అనిల్, గణమైన రాజు,పుల్లూరి పెంటయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.